శ్రీ లక్ష్మీ స్తోత్రమ్ (అగస్త్య కృత) - భావార్థముతో.



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://kirontypeinstitute985233150.wordpress.com/

శ్రీ లక్ష్మీ స్తోత్రమ్ - భావార్థముతో.

॥ శ్రీ అగస్త్య కృత ॥

01. జయ పద్మపలాశాక్షి జయ త్వం శ్రీపతిప్రియే।
జయ మాతర్మహాలక్ష్మి సంసారార్ణవతారిణి॥

పద్మముల రేకులవంటి నేత్రములతో, శ్రీ మహా విష్ణువునకు ప్రియమైన దేవేరిగా, సంసార సాగరమును దాటించే శ్రీ మహాలక్ష్మి దేవిని జయకారముతో స్తుతించు చున్నాను.

02. మహాలక్ష్మి నమస్తుభ్యం నమస్తుభ్యం సురేశ్వరి।
హరిప్రియే నమస్తుభ్యం నమస్తుభ్యం దయానిధే॥

దేవతల కందరికి అధిదేవతగా, శ్రీహరికి ఇష్టురాలివిగా, దయా సముద్రురాలైన శ్రీ మహాలక్ష్మి దేవిని శరణు వేడుతున్నాను.

03. పద్మాలయే నమస్తుభ్యం నమస్తుభ్యం చ సర్వదే।
సర్వభూతహితార్థాయ వసువృష్టిం సదా కురు॥

పద్మమును నివాస స్థానముగా కలిగి, సకల ఐశ్వర్య ప్రదాతగా, సకల జీవుల మేలు కోసం సువర్ణ వర్షమును కురిపించవలసినదిగా, శ్రీ మహాలక్ష్మి దేవిని ప్రార్థిస్తున్నాను.

04. జగన్మాతర్నమస్తుభ్యం నమస్తుభ్యం దయానిధే।
దయావతి నమస్తుభ్యం విశ్వేశ్వరి నమోఽస్తుతే॥

ఈ జగత్తును సృష్టించిన మాతను, దయను మించిన దానవై, తానే దయకు ప్రతిరూపమై, మూడు లోకములను ఏలే మహాలక్ష్మి దేవిని శరణు కోరుతున్నాను.

05. నమః క్షీరార్ణవసుతే నమస్త్రైలోక్యధారిణి।
వసువృష్టే నమస్తుభ్యం రక్ష మాం శరణాగతమ్॥

క్షీర సాగరమునుండి ఉద్భవించి, ముజ్జగములను పాలిస్తూ, ఐశ్వర్యాన్ని ప్రసాదించే మహాలక్ష్మివి, నీ రక్షణ కోరి వచ్చిన నన్ను రక్షించవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

06. రక్ష త్వం దేవదేవేశి దేవదేవస్య వల్లభే।
దరిద్రాత్త్రాహి మాం లక్ష్మి కృపాం కురు మమోపరి॥

శ్రీ మహా విష్ణువుకు ప్రియమైన దేవేరిగా, దారిద్ర్య బాధల నుండి నన్ను తప్పించి, నాపై కృప చూపవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

07. నమస్త్రైలోక్యజనని నమస్త్రైలోక్యపావని।
బ్రహ్మాదయో నమన్తే త్వాం జగదానందదాయిని॥

మూడు లోకములకు తల్లివిగా, మూడు జగములను పావనము చేయుదానివిగా, సకల జగములకు ఆనంద దాయినివైన శ్రీ మహాలక్ష్మి దేవిని శరణు కోరుతున్నాను.

08. విష్ణుప్రియే నమస్తుభ్యం నమస్తుభ్యం జగద్ధితే।
ఆర్తహంత్రి నమస్తుభ్యం సమృద్ధిం కురు మే సదా॥

శ్రీ మహావిష్ణువుకు అత్యంత ఇష్టురాలవై, ఈ విశ్వమును సృష్టించి, ఆర్తుల బాధలను తొలగించే శ్రీ మహాలక్ష్మి దేవిని నాకు ఐశ్వర్యమును ప్రసాదించవలసినదిగా ముమ్మారు ప్రార్థిస్తున్నాను.

09. అబ్జవాసే నమస్తుభ్యం చపలాయై నమో నమః।
చంచలాయై నమస్తుభ్యం లలితాయై నమో నమః॥

పద్మములో స్థితురాలై, చపల స్వరూపమును కలిగి, ఒక చోట స్థిరముగా నిలువక, లలితా స్వరూపిణి ఐన శ్రీ మహాలక్ష్మి దేవికి నమస్కరిస్తున్నాను.

10. నమః ప్రద్యుమ్నజనని మాతుస్తుభ్యం నమో నమః।
పరిపాలయ మాం మాతః మాం తుభ్యం శరణాగతమ్॥

ప్రద్యుమ్నునికి జననిగా, జగన్మాతగా వెలసిన శ్రీ మహాలక్ష్మి దేవిని నన్ను పరిపాలించి, కరుణించమని ప్రార్థిస్తున్నాను.

11. శరణ్యే త్వాం ప్రపన్నోఽస్మి కమలే కమలాలయే।
త్రాహి త్రాహి మహాలక్ష్మి పరిత్రాణ పరాయణే॥

పద్మములో కొలువై ఉన్న ఓ కమలాదేవీ, నీ ఆశ్రయమే కదా జనులకు కావలసినది, నీ పాదములను శరణుజొచ్చిన నన్ను కరుణించి కాపాడవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

12. పాండిత్యం శోభతే నైవ న శోభంతి గుణా నరే।
శ్రీలత్వం నైవ శోభేత మహాలక్ష్మి త్వయా వినా॥

ఓ మహాలక్ష్మి, నీ దయ లేకుండా – పాండిత్యం శోభించదు, గుణములు శోభించవు, శీల సంపద శోభించదు.

13. తావద్విరాజతే రూపం తావచ్ఛీలం విరాజతే।
తావద్గుణా నరాణాం చ యావల్లక్ష్మీః ప్రసీదతి॥

లక్ష్మి దేవి ప్రసన్న అయితేనే ఆ చోటనే రూపము, సచ్ఛీలత, సద్గుణములు మానవులలో నిలచి ఉంటాయి.

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

14. లక్ష్మీత్వయాలంకృతమానవా యే
పాపైర్విముక్తా నృపలోకమాన్యాః।
గుణైర్విహీనా గుణినో భవంతి
దుశ్శీలినః శీలవతాం వరిష్ఠః॥

ఓ మహాలక్ష్మీ, నీవు సృష్టించిన ఈ మానవులు, నీ దయ చేతనే, అన్ని పాపములనుండి విముక్తులై, రాజుల అనుగ్రహమును పొంది, గుణవిహీనులు గుణవంతులై, శీలరహితులైన వారు శీలవంతులై భాసిస్తారు.

15. లక్ష్మీర్భూషయతే రూపం లక్ష్మీర్భూషయతే కులమ్।
లక్ష్మీర్భూషయతే విద్యాం సర్వా లక్ష్మీ ర్విశిష్యతే॥

లక్ష్మీదేవి ప్రసన్నురాలైతే అందమైన రూపము, కులము, విద్య, మరియు సర్వస్వము ఆ తల్లి ప్రసాదిస్తుంది.

16. లక్ష్మీ త్వద్గుణకీర్తనేన కమలా భూర్యాత్యలం జిహ్మతామ్।
రుద్రాద్యా రవిచంద్ర దేవపతయో వక్తుంచ నైవ క్షమాః॥

విష్ణు దేవుని నాభి కమలములో ఉద్భవించిన బ్రహ్మ దేవుడే, నీ గుణ గణములను కీర్తింపలేడు. రుద్రుడు, సూర్యచంద్రులు, ఇంద్రుడు సైతం నిన్ను వర్ణింపలేరు. –

17. అస్మాభిస్తవ రూపలక్షణ గుణాన్వక్తుం కథం శక్యతే।
మాతర్మాం పరిపాహి విశ్వజనని కృత్వా మమేష్టం ధ్రువమ్॥

– దేవతలే నీ గుణములను వర్ణించలేకపోతే, నీ రూపము, గుర్తులు, లక్షణములు వర్ణించడం నాకు సాధ్యమా తల్లీ! ఈ జగత్తును పరిపాలించే మహాలక్ష్మీ, నా కోరికలను తీర్చి కరుణించు.

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

18. దీనార్తిభీతం భవతాప పీడితం
ధనైర్విహీనం తవ పార్శ్వ మాగతమ్।
కృపా నిధిత్వాన్మమ లక్ష్మి సత్వరం
ధనప్రదానాద్ధన నాయకం కురు॥

దీనత్వముతో భీతిల్లి, పేదరికములో మగ్గుతూ, ధనములేక, న్యూనతా భావంతో కొట్టు మిట్టాడుతున్న నన్ను, ఐశ్వర్యాన్ని ప్రసాదించి, కుబేర సమానునిగా చేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

19. మాం విలోక్య జనని హరిప్రియే
నిర్ధనం తవ సమీప మాగతమ్।
దేహి మే ఝుడితి లక్ష్మి కరాగ్రం
వస్త్రకాంచన వరాన్న మద్భుతమ్॥

శ్రీ మహా విష్ణువుకు ప్రియమైన ఓ లక్ష్మీదేవి, నిర్ధనుడనై నీ శరణు జొచ్చిన నాకు, శ్రీఘ్రమే నీ హస్తములోని – ధనము, ధాన్యము, ఇతర ఐశ్వర్యములు ప్రసాదించి కరుణించుము.

20. త్వమేవ జననీ లక్ష్మి పితా లక్ష్మి త్వమేవ చ।
భ్రాతా త్వం చ సఖా లక్ష్మి విద్యా లక్ష్మి త్వమేవ చ॥

ఓ మహాలక్ష్మి దేవి, నీవే నాకు తల్లివి, తండ్రివి, సోదరివి, స్నేహితురాలవు, విద్యవు, అన్నియు నీవే.

21. త్రాహి త్రాహి మహాలక్ష్మి త్రాహి త్రాహి సురేశ్వరి।
త్రాహి త్రాహి జగన్మాతః దారిద్ర్యా త్త్రాహి వేగతః॥

దేవగణములకు మహా దేవివైన ఓ మహాలక్ష్మీ, సర్వ లోకాధీశ్వరీ, నన్ను కరుణించి, రక్షించి, దారిద్ర్య బాధలనుండి త్వరగా విముక్తుడిని చేయుము.

22. నమస్తుభ్యం జగద్ధాత్రి నమస్తుభ్యం నమో నమః
ధర్మాధారే నమస్తుభ్యం నమః సంపత్తిదాయినీ॥

ఈ జగత్తును పాలించి పోషించే మహాలక్ష్మికి పదే పదే నమస్కారములు. ధర్మ స్వరూపిణియైన తల్లికి మరల మరల నమస్కారములు. ఐశ్వర్య ప్రదాయిని ఐన మాతకు నమస్కారములు సమర్పిస్తున్నాను.

23. దారిద్ర్యార్ణవ మగ్నోఽహం నిమగ్నోఽహం రసాతలే।
మజ్జంతం మాం కరే ధృత్వా తూద్ధర త్వం రమే ద్రుతమ్॥

నేను దారిద్ర్యము అనే సముద్రంలో లోతుగా మునిగి ఉన్నాను. నా హస్తాన్ని పట్టుకుని, మునిగిపోతున్న నన్ను ఉద్ధరించ వలసినదిగా జగన్మాత శ్రీ మహాలక్ష్మీ దేవిని ప్రార్థిస్తున్నాను.

24. కిం లక్ష్మి బహునోక్తేన జల్పితేన పునః పునః।
అన్యన్మే శరణం నాస్తి సత్యం సత్యం హరిప్రియే॥

ఓ మహా లక్ష్మీ, ఇన్ని సార్లు నేను చేసిన ప్రార్థననే చేసి, చెప్పిన విషయాలనే చెప్పి ఏమి ప్రయోజనం. ఒక్క మాటలో, నీవు తప్ప నాకు వేరు దిక్కు లేదు. శ్రీ మహా విష్ణువుకు ప్రియమైన ఓ తల్లీ ఇది నిజం, నిజం, నిజం.

25. ఏతచ్ఛ్రుత్వాఽగస్తివాక్యం హృష్యమాణా హరిప్రియా।
ఉవాచ మధురాం వాణీం తుష్టాహం తవ సర్వదా॥

అగస్త్య మహర్షి పలికిన ఈ స్తోత్రం పలుకులకు శ్రీ మహాలక్ష్మీ దేవి చాలా సంతోషించింది. అత్యంత మధుర మైన స్వరముతో ఆమె అగస్త్యా నీ స్తుతికి చాలా సంతోషించాను.

శ్రీ లక్ష్మీ ఉవాచ:

26. యత్త్వ యోక్తమిదం స్తోత్రం యః పఠిష్యతి మానవః।
శృణోతి చ మహాభాగః తస్యాహం వశవర్తినీ॥

లక్ష్మీ దేవి ఈ విధంగా పలికింది:

అగస్త్యా, నీవు చేసిన ఈ స్తోత్రాన్ని ఎవరైతే భక్తి పూర్వకంగా నిత్యం పఠిస్తారో, వారు అదృష్టవంతులవుతారు. నేను వారి ఆధీనంలో ఉంటాను.

27. నిత్యం పఠతి యో భక్త్యా త్వ లక్ష్మీస్తస్య నశ్యతి।
ఋణం చ నశ్యతే తీవ్రం వియోగం నైవ పశ్యతి॥

భక్తితో ఈ స్తోత్రాన్ని నిరంతరం పఠించినవారికి దారిద్ర్యము తొలగిపోతుంది. అతని బాధలు తొలగి పోతాయి. ఈ ప్రపంచంలో అతడు ఎప్పటికీ ఒంటరి కాడు.

28. యః పఠేత్ప్రాతరుత్థాయ శ్రద్ధా భక్తి సమన్వితః।
గృహే తస్య సదా తుష్టా నిత్యం శ్రీః పతినా సహా॥

ప్రాతః కాలములో ఈ స్తోత్రమును భక్తితో పఠించిన వారి ఇంట శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహావిష్ణు సమేతంగా స్థిరంగా కొలువై ఉంటుంది. –

29. సుఖ సౌభాగ్య సంపన్నో మనస్వీ బుద్ధిమాన్భవేత్।
పుత్రవాన్ గుణవాన్ శ్రేష్ఠో భోగభోక్తా చ మానవః॥

– అతడు సుఖము, శాంతి, భాగ్యములను పొందటమే గాక, జ్ఞానము, బుద్ధి, పుత్ర పౌత్రాభివృద్ధిని పొంది, అన్ని సుఖములను పొందుతాడు.

30. ఇదం స్తోత్రం మహాపుణ్యం లక్ష్మ్యాగస్తి ప్రకీర్తితమ్।
విష్ణుప్రసాదజననం చతుర్వర్గ ఫలప్రదమ్॥

అగస్త్యుడు ప్రకటించిన మహా మహి మాన్వితమైన ఈ లక్ష్మీ స్తోత్రము ధర్మ, అర్ధ, కామ, మోక్షములను ప్రసాదిస్తుంది.

31. రాజద్వారే జయశ్చైవ శత్రోశ్చైవ పరాజయః॥
భూతప్రేత పిశాచానాం వ్యాఘ్రాణాం న భయం తథా॥

రాజ సభా మధ్యమున గౌరవము, శత్రు నిర్మూలనము, దుష్ట శక్తుల నుండి, క్రూర జంతువుల నుండి రక్షణ కలిగిస్తుంది.

32. న శస్త్రానలతో యాఘాద్భయం తస్య ప్రజాయతే।
దుర్వృత్తాంనాం చ పాపానాం బహుహాని కరం పరమ్॥

ఆయుధములు, అగ్ని, నీరు మరియు ఇతర పాపములవలన కలిగే నాశనకరము, భీకరము అయిన మహా భయములు అతని దరిచేరవు.

33. మందురాకరిశాలాసు గవాం గోష్ఠే సమాహితః।
పఠేత్తద్దోష శాంత్యర్థం మహా పాతక నాశనమ్॥

ఈ స్తోత్రమును పఠించిన వారు నిలకడతో, తాము తెలిసి, తెలియక చేసిన భయంకర పాపములనుండి సైతం విముక్తులవుతారు.

ఫలశ్రుతి:

34. సర్వ సౌఖ్యకరం నృణా మాయురారోగ్యదం తథా।
అగస్తిమునినా ప్రోక్తం ప్రజానాం హితకామ్యయా॥

ఈ స్తోత్ర పఠనము, గుణవంతులైన స్నేహితులను, అనారోగ్యము లేని సుదీర్ఘ జీవితమును ప్రసాదిస్తుందని, ప్రజల హితము కోరి, అగస్త్య ముని తెలియజేశారు.

// ఇతి శ్రీ అగస్త్య విరచిత శ్రీ లక్ష్మీ స్తోత్రమ్ సంపూర్ణమ్ //

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)